క్లుప్తంగా

ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుడిగె వీరబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ 9949420545ను సంప్రదించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మోతె : మండలంలోని నామవరం, బుర్కచర్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శనివారం డీపీఓ సురేష్‌కుమార్ పరిశీలించారు. వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది, బీఎల్‌ఓలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ హరిసింగ్, పోలింగ్ సిబ్బంది, బీఎల్‌ఓలు ఉన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి

నేరేడుచర్ల : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గున్‌రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారిగా ఎస్‌కె.యూసుఫ్, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాస్‌రావు, సభ్యులుగా విశ్వనాథం, యారవ సురేష్, నీలా శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, క్రాంతికుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్‌రావు, సైదులు, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, శ్రీను, అంజయ్య, సుధాకర్, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

సమ్మర్ క్యాంపు ఉపయోగకరం

కోదాడరూరల్ : సమ్మర్ క్యాంపు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కథలు, ఆటపాటల ద్వారా అనేక విషయాలపై అవగాహన పొందారని తెలిపారు. ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణ, ప్రథమ చికిత్సపై వివరించారని అన్నారు. డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ అభిరామ్, ఎస్‌కె.జాఫర్, శేషుబ్రహ్మం, జానకిరామయ్య, రమేష్, రాజశేఖర్, దుర్గాప్రసాద్, హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

అత్యధిక మెజార్టీకి కృషి చేయాలి

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో వైఎస్సార్‌టీపీ పట్టణ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆమె కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో వైఎస్సార్‌టీపీ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి రవి, ఖలీల్, రాజు, రఫీ, అశోక్, మహేష్, రమేష్, నాగుల్, మీరా ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, వి.భాస్కర్, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి వీరంరెడ్డి లింగారెడ్డి

మునగాల : బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వీరంరెడ్డి లింగారెడ్డి తన అనుచరులతో కలిసి శనివారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వి.శివారెడ్డి, లింగయ్య, జి.ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని అమరవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన హుజూర్‌నగర్ వైస్ ఎంపీపీ సింగతల సైదమ్మతో పాటు 20 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి నిజాముద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, మాజీ సర్పంచ్ ఉస్తెల గుర్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



హుజూర్‌నగర్‌రూరల్ : వైస్ ఎంపీపీని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నిజాముద్దీన్

బూరుగడ్డ నుంచి పలువురు..

మండలంలోని బూరుగడ్డకు చెందిన 50 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ సమక్షంలో పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ రణబోతు భిక్షారెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, నీటి సంఘం మాజీ చైర్మన్ సారగండ్ల కోటయ్య, నూకపంగు లింగయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ కిన్నెర నాగయ్య, వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి, పల్లా వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నేరేడుచర్ల : మండలంలోని రోళ్లవారిగూడెం, బక్కయ్యగూడెంలలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నాయకులు సోమయ్య, అనంతరెడ్డి, సత్యనారాయణ, చలసాని శ్రీనివాస్‌రావు, కృష్ణారావు, వెంకటయ్య, సత్యనారాయణ, రామనర్సయ్య, యాదగిరి, సురేష్, రాకేష్ తదితరులు ఉన్నారు.

జెర్రిపోతులగూడెం, కొమ్ముబండతండా నుంచి..

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం, కొమ్ముబండతండా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మొద్దు

నేరేడుచర్ల : కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దని పార్లమెంటు ఎన్నికల బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జ్ ఒంటిద్దు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 10 నుంచి 12 స్థానాల్లో బీఆర్‌ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నేత ఇంతియాజ్ బీఆర్‌ఎస్‌లో చేరగా, ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, నాయకులు శ్రీధర్, సాయి, సైదులు, మార్కొండేయ, బుచ్చిరెడ్డి, శ్రీను, మల్లయ్య, హుస్సేన్, రాజేష్, రాము, లింగయ్య తదితరులు ఉన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయం



మునగాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మునగాల : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని పలువురు బీఆర్‌ఎస్ మండల నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు కందిబండ సత్యనారాయణ, సుంకర అజయ్‌కుమార్, ఉడుం కృష్ణ, గోపిరెడ్డి నాగిరెడ్డి, కె.నవీన్‌రెడ్డి, మధు, గురుమూర్తి, ఎల్.వెంకయ్య, ఎల్.రాజేష్, ఎల్.నాగబాబు పాల్గొన్నారు.

హైవేపై ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మునగాల : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జాతీయ రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి ఎదురుగా మునగాల ఎస్‌ఐ వెంకన్న ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్‌పట్ యూనిట్‌కు చెందిన పది మంది హోంగార్డులు, స్థానిక పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున తనిఖీలు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

కోదాడరూరల్ : ఎన్నికల కమిషన్ విధించిన పార్లమెంటు ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. శనివారం కోదాడ పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో పలు రాష్ట్రాల హోంగార్డులు, సాయుధ బలగాల సిబ్బందికి ఎన్నికల విధులపై సూచనలు చేసి, పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. పోలిగ్ బూత్‌ల్లోకి సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని అన్నారు. పోలింగ్ బూత్‌లకు 100 నుంచి 200 మీటర్ల దూరం వరకు ఆంక్షలు విధించాలని చెప్పారు. పోలింగ్ సెంటర్‌లలో ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే రూట్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రాము ఉన్నారు.



మేళ్లచెరువు : ఎన్నికల విధులపై సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి

మేళ్లచెరువు : పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర సాయుధ బలగాలు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధులపై వారికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో స్థానిక పోలీస్ సిబ్బందికి సహకరించాలని కేంద్ర బలగాలను కోరారు. కార్యక్రమంలో సీఐ రజితారెడ్డి, ఎస్ఐ.పరమేష్, సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బుద్ధిచెప్పాలి

హుజూర్‌నగర్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు సాముల రామిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వారికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా చౌక్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, అల్లం ప్రభాకర్ రెడ్డి, యరగని నాగన్న, ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, శాసనాల నాగసైదయ్య, బెల్లంకొండ గురవయ్య, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సీపీఐ నాయకులు జి.వెంకటేశ్వర్లు, వై.రమేష్, సీపీఎం నాయకులు పాండు, పల్లె వెంకటరెడ్డి, ఎం.సీతయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎస్ఎస్ఆర్, సత్యనారాయణ, బాలకృష్ణ, యాదగిరి, అంజయ్య, వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు

నేరేడుచర్ల : దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను ఎత్తివేసే ప్రమాదం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం నేరేడుచర్లలో ప్రచారం నిర్వహించారు. ఇండియా కూటమి నాయకులు కొణతం చిన వెంకట్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, అలక సరిత, పారేపల్లి శేఖర్‌రావు, ధనుంజయనాయుడు, సుంకు శ్రీనివాస్‌రావు, కొణతం చిన సీతారాంరెడ్డి, ఉన్నారు.



నేరేడుచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా కూటమి నాయకులు

మతోన్మాద బీజేపీని ఓడించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మతోన్మాద బీజేపీని ఓడించాలని పీసీసీ సభ్యుడు ఈడ్పుగంటి సుబ్బారావు అన్నారు. శనివారం బూరుగడ్డ, మాచవరంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, యరగాని భిక్షం, యరగాని నర్సింహారావు, నాగయ్య పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

మేళ్లచెరువు: మేళ్లచెరువు నుంచి ఆంధ్రా ప్రాంతానికి అక్రమంగా మద్యం తరలిస్తున్న బొలెరో క్యాంపర్ వాహనం సీజ్‌తో పాటు ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం. శనివారం తెల్లవారుజామున రామాపురం బొమ్మల సెంటర్‌లో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బందికి అనుమానం వచ్చి బొలెరో క్యాంపర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. దీంతో అందులో 119 కార్టన్ల (ఓల్డ్ అడ్మిరల్) క్వార్టర్ బాటిళ్ల మద్యం పట్టుపడింది. కాగా వాహనం సీజ్ చేయడంతో పాటు వాహనం డ్రైవర్ ఏలూరు జిల్లా బీమడోలుకు చెందిన గాది జానీతోపాటు ఎన్‌టీఆర్ జిల్లా నందిగామ మండలం చెరుకుంపాలేనికి చెందిన దూలం గోపిరెడ్డిని అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.